manachourasta

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా
Telugu News
Channel

సంపుటి : 01 | సంచిక : 225 | శుక్రవారం | 14.02.2025




## కాంగ్రెస్ కక్షా రాజకీయాలపై

# పింక్ బుక్

- బీఆర్ఎస్ లీడర్లను వేధిస్తున్నరు
- కాంగ్రెస్ లెక్క రాస్తున్నాం..
- తిరిగి అంతకు అంతా చెల్లిస్తాం..
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

'ఎన్నికల ముందు చేతకాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రాష్ట్రంలో కక్ష రాజకీయాలు చేస్తోంది.. బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తుస్తోంది.. కేసులు మాకు కొత్త కాదు.. అన్నింటినీ ఎదుర్కొంటాం.. న్యాయ వ్యవస్థపై మాకు పూర్తి విశ్వాసం ఉంది.. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న కుట్రలపై మేం కూడా పింక్ బుక్ రాస్తున్నాం.. మేం అధికారంలోకి వచ్చిన వెంటనే మీ లెకలన్నీ బయటకు తీస్తాం.. అంతకు అంతా తిరిగి చెల్లిస్తాం..' అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ నేతలకు అల్టీమేటం ఇచ్చారు. గురువారం జనగామ పర్యటించిన ఆమె పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. - మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి

2 లో



## ఎమ్మెల్యే అయినా..

## సాధారణ మహిళలా..

- కూరగాయలు కొన్న యశస్విని రెడ్డి

3



## డాక్టర్లు వస్తున్నరా..?

## ఎలా చూస్తున్నరు..

- జీజీహెచ్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

3



## జేఏసీ నాయకులు

## క్షమాపణ చెప్పాలి

- సీపీఎం నేతల డిమాండ్

3

## తల్లీ సల్లంగ చూడు

మేడారంలో మంత్రి సీతక్క మొక్కులు



4 లో



4 లో

## మాయమవుతున్నడు..

## మనిషన్నవాడు..!

- ఆస్తి కోసం తండ్రి అంత్యక్రియలు ఆపారు
- రాత్రి పదింటికి రిజిస్ట్రేషన్.. పదింటికి అంత్యక్రియలు

General News



## కాంగ్రెస్ కక్షా రాజకీయాలపై
# పింక్ బుక్

- బీఆర్ఎస్ లీడర్లను వేధిస్తున్నరు
- కాంగ్రెస్ లెక్క రాస్తున్నాం..
- తిరిగి అంతకు అంతా చెల్లిస్తాం..
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి :** 'ఎన్నికల ముందు చేతకాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రాష్ట్రంలో కక్ష రాజకీయాలు చేస్తోంది.. బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తుస్తోంది.. కేసులు మాకు కొత్త కాదు.. అన్నింటినీ ఎదుర్కొంటాం.. న్యాయ వ్యవస్థపై మాకు పూర్తి విశ్వాసం ఉంది.. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న కుట్రలపై మేం కూడా పింక్ బుక్ రాస్తున్నాం.. మేం అధికారంలోకి వచ్చిన వెంటనే మీ లెకలన్నీ బయటకు తీస్తాం.. అంతకు అంతా తిరిగి చెల్లిస్తాం..' అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ నేతలకు అల్టీమేటం ఇచ్చారు. గురువారం జనగామ జిల్లాలో కవిత పర్యటింటారు. ఈ సందర్భంగా యశ్వంతాపూర్‌లోని జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, సీనియర్ నాయకుడు క్యామ మల్లేశం, కొమురవెల్లి మాజీ చైర్మన్ సేవెల్లి సంపత్, గద్దల నర్సింగరావు, కందుకూరి ప్రభాకర్, ఇర్రి రమణారెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నేతలపై కక్ష పూరితంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. సోషల్ మీడియాలో ప్రభుత్వంపై చిన్న పోస్టుల పెట్టినా, విమర్శలు చేసినా సీఎం రేవంత్ రెడ్డి వణికిపోతున్నాడని, వెంటనే ఆ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని అన్నారు.

### రాహుల్‌గాంధీకి ముఖం లేదు..

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి వరంగల్‌కు వచ్చేందుకు ముఖం లేదని కవిత విమర్శించారు. అధికారంలోకి ఏడాది పూర్తయినా రాహుల్ వరంగల్‌లో ఇచ్చిన రైతు డిక్లరేషన్ అమలు కాలేదన్నారు. దానిపై నిలదీస్తారనే ఆయన మొన్న వరంగల్ పర్యటన రద్దు చేసుకున్నారని విమర్శించారు. రాహుల్ రాజ్యాంగాన్ని జేబులో పెట్టుకొని తిరుగుతుంటే.. తెలంగాణలో రేవంత్ రెడ్డి దానిని ఖూనీ చేస్తున్నారని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అంటే ఓ దగా పార్టీ అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని కూడా అమలు చేయలేదన్నారు. మహిళలకు రూ. 2,500, స్కూటీలు, ఇద్దరకీ పెన్షన్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఇక బీఆర్ఎస్ స్కరారు ఎంతో



ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్‌లు పథకాలను మాయం చేశారని మండిపడ్డారు. రైతు భ రోసా పేరిట రైతులను మోసం చేస్తున్నదని, సంక్రాంతి నుంచి సన్న బియ్యం అన్న కాంగ్రెస్‌కు ఇంకా సంక్రాంతి రాలేదా అన్ని ప్రశ్నించారు.

### చేతగాని దద్దమ్మ ప్రభుత్వం..

బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ పట్టుబట్టి సమ్మక, సారక బ్యారేజ్ ను 95 శాతం పూర్తి చేయిస్తే.. అధికారంలోకి వచ్చి ఏడాదైనా మిగిలిన 5 శాతం పూర్తి చేయలేని చేతగాని దద్దమ్మ ప్రభుత్వం కాంగ్రెస్ అని కవిత తీవ్రంగా విమర్శించారు. అనాడు తెలంగాణ ఉద్యమానికి భయపడి 2001లో అప్పటి సీఎం చంద్రబాబు ఆగమేఘాలపై దేవాదుల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు. కానీ దానిని తెలంగాణ వచ్చినాక కేసీఆర్ ప్రభుత్వ పూర్తి చేసిందన్నారు. ఇక బీఆర్ఎస్ పుణ్యాన గెలిచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన కడియం శ్రీహరి రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయించేందుకు ఎందుకు కృషి చేయడం లేదని ప్రశ్నించారు. కడియం ఏడాదిగా ఒక్క పైసా అయినా తెచ్చాడా అన్నారు. అవకాశవాదం కోసం పార్టీ మారిన కడియం శ్రీహరిని ప్రజలు క్షమించరన్నారు. ఉప ఎన్నిక వస్తే స్టేషన్‌ఘన్‌పూర్‌లో బీఆర్ఎస్ జెండా ఎగురుతుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

## వేర్వేరు బిల్లులు పెట్టాలి

మోసాలు చేయడంలో ఆరితేరిన గుణం కాంగ్రెస్ పార్టీదని, మాటలు చెప్పి మోసం చేయడం ఆ పార్టీకి అలవాటేనని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. బీసీ బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపి చేతులు దులుపుకుంటే కుదరదన్నారు. అసెంబ్లీలో ఒక్క బిల్లు కాకుండా.. మూడు వేర్వేరు బిల్లులు పెట్టాలని డిమాండ్ చేశారు. విద్య, ఉద్యోగాల్లో 46 శాతం, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ మూడు బిల్లు తేవాలన్నారు. బిల్లు పెట్టిన వెంటనే నోటిఫికేషన్ జారీ చేస్తేను ఎన్నికల్లో రిజర్వేషన్లు సాధ్యమవుతాయన్నారు. కానీ, జాప్యం చేసి ఇతరులు కోర్టుకు వెళ్లే అవకాశం ఇచ్చి చేతులు దులుపుకోవాలని ప్రభుత్వం చూస్తున్నట్లుగా తెలుస్తోందన్నారు. బీఆర్ఎస్ చేసిన ఉద్యమాలకు దిగొచ్చిన ప్రభుత్వం బీసీ బిల్లు పెడుతామని ప్రకటించిందని.. ఇదే బీసీలందరి తొలి విజయమన్నారు. మళ్లీ కుల సర్వేకు అవకాశం ఇస్తామని ప్రభుత్వం చెప్పిందని.. 15 రోజుల కాకుండా నెల రోజుల పాటు సమయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్లో 60శాతం మంది తమ ఇళ్లకు సర్వే చేసే వారు రాలేదని అంటున్నారని, రీ సర్వేపై ప్రభుత్వం విస్తృతంగా ప్రచారం చేయాలని ప్రభుత్వానికి సూచించారు.



### హస్తకళల కేంద్రం సందర్శన

జనగామలో పర్యటించిన ఎమ్మెల్సీ కవిత ముందుగా పెంబర్తి విశ్వకర్మ హస్తకళల కేంద్రాన్ని సందర్శించి హస్త కళాకారుల కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. అదే గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్త రేఖరాజ్‌ను రామర్శించారు. అనంతరం అంబేద్కర్, సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాలకు నివాళులర్పించారు. ఆ తర్వాత పార్టీ కార్యాలయంలో మీడియాతో చిట్చాట్ నిర్వహించారు. అక్కడి నుంచి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి క్యాంపు కార్యాలయానికి కవిత వెళ్లారు. అక్కడ మున్సిపల్ మాజీ చైర్మన్ పోకల జమున, బీఆర్ఎస్ మహిళా నాయకులు ప్రేమలతారెడ్డి, పేర్ని స్వరూప, వాంకుడోతు అనిత, సుధ, చెంచారపు పల్లవి, శారద, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేశ్‌రెడ్డి, నాయకులు ఉడుగుల నర్సింహులు, ఉల్లెంగుల సందీప్, పానుగంటి ప్రవీణ్‌తో పాటు పలువురు నాయకులు ఘనస్వాగతం పలికారు.



### పూసల గంప నెత్తి..

జనగామ జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా ప్రధాన ద్వారం పెంబర్తి గ్రామంలో జిల్లా పూసల సంఘం కులస్తులు పూసల తల్లులు ఘనమైన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సంచార జాతులలో పూసల కులంను చేర్పించడంతో పాటుగా రాబోయే 42 శాతం రిజర్వేషన్లలో సంచారజాతులకు వాటాలు కూడా వచ్చే విధంగా కృషి చేయాలని, రాజ్యాంగ బద్ధంగా నామినేటెడ్ పదవులలో సంచార జాతుల కులాలకు అవకాశం కల్పించాలని కోరుతూ జిల్లా కమిటీ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా



పూసల తల్లులు ఎమ్మెల్సీ కవితకు గాజులు వేసి సన్మానం చేయగా, పూసలతనుల గంపను ఎమ్మెల్సీ ఎత్తుకుని వారి యొక్క బాధలు

స్వయంగా తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చిన్నిపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పన్నీర్ భానుచందర్, కోశాధికారి తన్నీరు వెంకట్రాములు, జిల్లా సంచార జాతుల సంఘం అధ్యక్షుడు తుపాకుల బాల నారాయణ, పూసలకుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ పన్నీర్ సత్యం, పగిడిపల్లి చంద్రమౌళి, పూసల మహిళలు గుంటుపల్లి భారతి, పగిడిపల్లి బాలమణి, నాయకులు గుంటుపల్లి నారాయణ, చిన్నిపల్లి కరుణాకర్, పగిడిపల్లి శ్రీనివాస్, పగిడిపల్లి సతీష్, గోరంట్ల సురేష్, పన్నీర్ కరుణాకర్, నూతనగంటి సంపత్, పన్నీర్ విజయం, పన్నీర్ వికాసం, తుపాకుల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

Local News



# వైద్యులు అందుబాటులో ఉండాలి

- **జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా**
- **జీజీహెచ్‌లో ఆకస్మిక తనిఖీలు**

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సదరం క్యాంప్ నిర్వహణ తీరును కలెక్టర్ పరిశీలించారు. డాక్టర్ల తోను, రోగులతో మాట్లాడారు. రోగులను క్రమ పద్ధతిలో వారికి కేటాయించిన సీట్లలోనే కూర్చోబెట్టి పిలవాలని సదరం నిర్వాహకులకు చెప్పారు. చర్మ వ్యాధి సోకిన సంవత్సరం న్నర పాప శంకరపల్లి రన్విత ను కలెక్టర్ పలకరించారు. మెరుగైన వైద్యం అందిస్తామన్నారు. ఆసుపత్రిని ఎల్లవేళల పరిశుభ్రంగా ఉంచాలని, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ అందుబాటులో ఉండాలన్నారు. డాక్టర్ అనురాధ తో కలిసి వివిధ రకాల సర్జరీ లు చేయించుకున్న స్త్రీ, పురుషుల వార్డ్ లను కలెక్టర్ సందర్శించి రోగులను పలకరించారు. ఎలా ఉన్నారు, ఎక్కడి నుండి వచ్చారు, వైద్యం అందుతున్నదా, డాక్టర్లు వస్తున్నారా, రోజులో ఎన్ని సార్లు వస్తున్నారు, టిఫిన్, భోజనం ఇస్తున్నారా, అని అడుగుతూ కె షీట్ ను పరిశీలించారు. పెంబర్తికి చెందిన సిహెచ్.వెంకటమ్మ, వెల్దండ కు చెందిన నాగమ్మ స్పందిస్తూ డాక్టర్ లు అందుబాటులోనే ఉంటున్నారని, సకాలంలో వైద్యం అందిస్తున్నారని, భోజనం బాగుందని, ఎటువంటి ఇబ్బందులు లేవన్నారు. కంటి వైద్య విభాగాన్ని సందర్శించి పరిశీలించారు. సిటీ స్కాన్ ను, లిఫ్ట్ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట డాక్టర్లు కేశవ నాథ్, అశోక్, కంటి వైద్యుడు డాక్టర్ సృజన్ కుమార్, సిబ్బంది, ఖాజా ఫాషా ఉన్నారు.



# సాధారణ మహిళలా..

- **కూరగాయల కొనుగోలు చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



**పాలకుర్తి, మన చౌరాస్తా :** పాలకుర్తి మండలంలోని చెన్నూరులో గురువారం తన పర్యటనను ముగించుకున్న ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి.. లోకల్ సంతలో సాధారణ మహిళలా కూరగాయలు కొనుగోలు చేశారు. విక్రయించే మహిళలను ఆమె ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలపై ఆరా తీశారు. వ్యాపారం ఎలా ఉంది? లాభాలు వస్తున్నాయా?మంచిగా ఉందా.. లేదా.. ఇత రాత్ర అంశాలను తెలుసుకున్నారు. ఈ సంఘటన స్థానిక ప్రజల్లో ఆసక్తిని రేకెత్తించడంతోపాటు, వారికి ప్రజల్లో ఉన్న అనుబంధాన్ని గుర్తుంచిందని మహిళలు అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్యే స్వయంగా కూరగాయలు కొనుగోలు చేయడంతో అక్కడ సందడి వాతావరణం నెలకొంది. ప్రజల మధ్య ఉంటూ, వారి సమస్యలను స్వయంగా గమనించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఆమె వెంట బ్లాక్ అధ్యక్షుడు సత్యనారాయణ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## జేఏసీ క్షమాపణ చెప్పాలి

**చేర్యాల, మన చౌరాస్తా :** తపస్పల్లి రిజర్వాయర్ నీటితో చేర్యాల ప్రాంత చెరువులు కుంటలు నింపాలని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి డిమాండ్ చేశారు. చేర్యాల సిపిఎం పార్టీ ఆఫీస్ లో జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట్ మావో అధ్యక్షత న జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేర్యాల ప్రాంతంలో ఉన్న చెరువులు కుంటలు నింపడం కోసం నిర్మించిన తపస్పల్లి రిజర్వాయర్ నీటిని కాంగ్రెస్ నాయకులు వారి ఇష్టారాజ్యంగా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా తపస్పల్లి రిజర్వాయర్ నీటిని తీసుకుపోవాలని జీవో లేకుండానే యదేచ్చగా నీటిని తీసుకుపోతుంటే స్థానిక కాంగ్రెస్ ఇంచార్జి జనగామ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఏం చేస్తున్నాడో ప్రజలకు చెప్పాలని ఈ తప్పుడు ప్రకటనలు చేసే నాయకులు కొమ్మూరి ప్రతాపరెడ్డిని నిలదీయాలని విజ్ఞప్తి చేశారు. చేతకాకుంటే జేఏసీ నాయకులు కాంగ్రెస్ నాయకులు చేర్యాల అంబేద్కర్ వద్దకు వచ్చి ప్రజలకు రైతులకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు చేతకాని వారిలాగా చూస్తూ కూర్చున్న కాంగ్రెస్ నాయకులు జేఏసీ పేరుతో రైతులను మోసగించే ప్రకటనలు మానుకోవాలని ఆయన హెచ్చరించారు ఈ ప్రాంతం మీద ప్రేమ ఉంటే నీటిని తీసుకుపోతుంటే మీరు ఏం చేస్తున్నారు అని ఆయన ప్రశ్నించారు తపస్ పల్లి రిజర్వాయర్ నీటిని చేర్యాల ప్రాంతంలో ఉన్న అన్ని చెరువులు కుంటలు కాలువల ద్వారా నింపాలని కాలువల లేని చెరువులకు కాలువలు తవ్వి నింపాలని లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులను ప్రజలను ఏకం చేసి ఈ ప్రాంత చెరువులు కుంటలు నింపే వరకు ప్రత్యక్ష పోరాటాలు నిర్వహిస్తామని ఆయనే హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు తాడూరు రవీందర్, బద్దిపడగ కృష్ణారెడ్డి, దాసరి ప్రశాంత్ పాల్గొన్నారు.



## పెద్దమ్మ గుడి నిర్మాణానికి విరాళం

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** కేసిరెడ్డిపల్లేలో పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి ఇమ్మడి జితేందర్ రెడ్డి రూ.30 వేలు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సేవ కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని కేసిరెడ్డిపల్లేలో ముద్ధిరాజుల పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి ఇమ్మడి విరాళంగా అందించినట్టు తెలిపారు. కార్యక్రమంలో నీలా ఆంజనేయులు, నీల బాపిరాజు, బుర్రి నర్సింలు, చొప్పరి కృష్ణ, నీల మధు, జక్కుల మల్లయ్య, నీల కుమార్, గోనెల వంశీ, శ్రావణబోయిన సాయి, కాపర్తి హరిప్రసాద్ పాల్గొన్నారు.

## కాజీపేట పీఎస్‌లో సీపీ ఆకస్మిక తనిఖీలు

**కాజీపేట , మన చౌరాస్తా :** కాజీపేట పోలీస్ స్టేషన్ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలతో పాటు సిబ్బంది , ఇన్స్ స్పెక్టర్ కార్యాలయము పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పెండింగ్ కేసులపై సీపీ ఆరా తీశారు. తమ పరిధిలో నేరాల నియంత్రణ కు తీసుకుంటున్న చర్యలను ఇన్స్ స్పెక్టర్ సుధాకర్ రెడ్డిని అడిగితెలుసుకున్నారు.



## మాయమవుతున్నడు..
# మనిషన్నవాడు..!

- ఆస్తి కోసం అంత్యక్రియలకు ఆపారు
- మూడు రోజులుగా ఇంటి ముందు తండ్రి మృతదేహం
- రాత్రి 7 గంటలకు రిజిస్ట్రేషన్.. 10 గంటలకు అంత్యక్రియలు


**కొడకండ్ల, మన చౌరాస్తా :** ఆస్తి కోసం తండ్రి అంత్య క్రియలను ఆపాడు ఓ కొడుకు. ఈ ఘటన జనగామ జిల్లా కొడకండ్ల మండలం ఏడునూతుల గ్రామంలో చోటుచేసుకుంది. ఆస్తి విషయం తేలే వరకు తండ్రి మృతదేహానికి అంత్యక్రియలు చేసేది లేదంటూ పట్టుబట్టాడు. దీంతో చేసేది లేక మూడు రోజులుగా ఇంటి ముందే డెడ్ బాడీని అంత్యక్రియలు జరగకుండా ఉంచారు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. వెలికట్టె యాదగిరి (55)కి ఇద్దరు భార్యలు. మొదటి భార్యకు కొడుకు రమేశ్ ఉండగా రెండో భార్య పద్మకు కొడుకు ఉపేందర్, కూతురు శోభారాణి ఉన్నారు. అయితే రెండో భార్య పద్మ కొడుకు ఉపేందర్ అనారోగ్యంతో గతంలోనే చనిపోయాడు. యాదగిరికి గ్రామంలో 15 ఎకరాల భూమి ఉండగా ఐదు ఎకరాలను రమేశ్ పేరున రిజిస్ట్రేషన్ చేసి, రెండు ఎకరాలను కట్నం కింద కూతురు శోభారాణి రాసి ఇచ్చాడు. మరో మూడు ఎకరాలు అమ్మిబంగారం పెట్టారు. మిగతా ఐదు ఎకరాలను రెండో భార్య పద్మ పేరిట రాశారు. అయితే పద్మ తన పేరున ఉన్న భూమిలో మూడు ఎకరాలను అమ్మితన కూతురు శోభకు హైదరాబాద్ ఇల్లు కొనిచ్చింది.



ఇదిలా ఉండగా యాదగిరి అనారోగ్యంతో 2025 ఫిబ్రవరి 10వ తేదీన చనిపోయాడు. దీంతో తన చిన్నమ్మ పద్మ పేరున ఉన్న మిగిలిన రెండు ఎకరాల విషయం తేల్చిన తర్వాత తండ్రికి అంత్య క్రియలు చేసేది లేదని కొడుకు రమేశ్ పట్టుబట్టాడు. గ్రామస్తులు కూడా రమేశ్ కే మద్దతు పలకడంతో మూడు రోజులుగా యాదగిరి డెడ్ బాడీ ఇంటి ముందే ఉంది. చివరకు గ్రామస్తులు బుధవారం పద్మ, శోభతో మాట్లాడి వివాదాన్ని సెటిల్ చేశారు. గురువారం రాత్రి 7.30 గంటలకు రమేశ్‌కు 1.5 ఎకరాల భూ మి రిజిస్ట్రేషన్ చేయడంతో రాత్రి 10 గంటలకు అంత్యక్రియలు పూర్తి చేశారు.



గురువారం రాత్రి 7:30 గంటలకు రిజిస్ట్రేషన్ ఆఫీస్‌లో...



# వన దేవతలకు మొక్కులు

- అమ్మల దీవెనలు అందరిపై ఉండాలి
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

**మన చౌరాస్తా, ములుగు ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు వన దేవతలు సమ్మక్క సారలమ్మ దీవెనలు ఉండాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మినీ మేడారం జాతర సందర్భంగా గురువారం వన దేవతలకు ఆమె మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మినీ మేడారం జాతరకు అన్ని ఏర్పాట్లు చేసిందని, డ్రింకింగ్ వాటర్, క్యూ లైన్లో భక్తులకు ఇబ్బందులు లేకుండా చేశామని, ఎప్పటికప్పుడు అధికారులు జాతరపై దృష్టి పెట్టి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తున్నారని అన్నారు. మినీ మేడారం జాతరకు ఇప్పటికే సుమారు 6 లక్షల మంది భక్తులు తల్లులకు మొక్కులు చెల్లించుకున్నట్లు అంచనా వేసినట్లు తెలిపారు. మరో రెండు రోజుల పాటు సాగే తెలంగాణ కుంభ మేళ మినీ మేడారం జాతరకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా బస్ సౌకర్యం కల్పించడం, మరుగుదొడ్ల నిర్మాణం, జంపన్న వాగు ఒడ్డున స్నాన ఘట్టాలు ఏర్పాటు చేశామని ఆమె తెలిపారు. ఆమె వెంట ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ ఆత్రం సుగుణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బాణోత్ రవి చందర్ తో పాటు పూజారులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

